ChimataMusic.com

# పంట చేలో పాలకంకి నవ్వింది..

చిత్రం: పదహారేళ్ళ వయసు (1978)

పాడినవారు: S P బాలు, S జానకి

గీతరచయిత: వేటూరి

సంగీతం: చక్రవర్తి

---

**పల్లవి:**

పంట చేలో పాలకంకి నవ్వింది..

పల్లకీలో పిల్ల ఎంకి నవ్వింది..

పూత రెల్లు చేలుదాటే ఎన్నెల్లా..

లేతపచ్చ కోనసీమ ఎండల్లా..

అమ్మాడి నవ్వవే..గుమ్మాడి నవ్వవే..

గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే..

అమ్మాడి నవ్వవే..గుమ్మాడి నవ్వవే..

గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే..

పంట చేలో పాలకంకి నవ్వింది..

పల్లకీలో పిల్ల ఎంకి నవ్వింది..

**చరణం 1:**

శివగంగ తిరనాళ్ళలో.. నెలవంక తానాలు చెయ్యాలా..

చిలకమ్మ పిడికిళ్ళతో.. గొరవంక గుడిగంట కొట్టాలా..

నువ్వు.. కంటి సైగ చెయ్యాలా..

నే.. కొండపిండి కొట్టాలా!!

మల్లి నవ్వే.. మల్లెపువ్వు కావాలా..

మల్లి నవ్వే.. మల్లెపువ్వు కావాలా..

ఆ నవ్వుకే ఈ నాపచేను పండాలా!!

అమ్మాడి నవ్వవే.. గుమ్మాడి నవ్వవే..

గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే!!

అమ్మాడి నవ్వవే.. గుమ్మాడి నవ్వవే..

గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే!!

పంట చేలో పాలకంకి నవ్వింది..

పల్లకీలో పిల్ల ఎంకి నవ్వింది!!

## చరణం 2:

గోదారి పరవళ్ళలో.. మా పైరు బంగారు పండాలా..

ఈ కుప్ప నూర్పిళ్ళతో.. మా ఇల్లువాకిళ్ళు నిండాలా..

నీ.. మాట బాట కావాలా..

నా.. పాట ఊరు దాటాలా!!

మల్లి చూపే.. పొద్దు పొడుపై పోవాలా..

మల్లి చూపే.. పొద్దు పొడుపై పోవాలా..

ఆ పొద్దులో మా పల్లె నిద్దర లేవాలా!!

అమ్మాడి నవ్వవే.. గుమ్మాడి నవ్వవే..

గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే!!

అమ్మాడి నవ్వవే.. గుమ్మాడి నవ్వవే..
గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే!!

పంట చేలో పాలకంకి నవ్వింది..
అహహ.. అహహ్..
పల్లకీలో పిల్ల ఎంకి నవ్వింది..
అహహ.. అహహ్..

పూత రెల్లు చేలుదాటే ఎన్నెల్లా..
అహహ.. అహహ్..
లేతపచ్చ కోనసీమ ఎండల్లా..
అహహహ.. అహహహ..

అమ్మాడి నవ్వవే.. గుమ్మాడి నవ్వవే..
గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే!!

అమ్మాడి నవ్వవే.. గుమ్మాడి నవ్వవే..
గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే!!

అమ్మాడి నవ్వవే.. గుమ్మాడి నవ్వవే..
గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే!!